TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com

అనునిత్యం అక్షరసత్యం

**విలేఖర్లు కావలెను**

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను


ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 02 సంచిక : 326 ఆదివారం 16 - 02 - 2025 ఎడిటర్ : సీతార్ల సురేష్ పేజీలు : 8 వెల : 6 /-

## నోటపై రానీ ఏకాభిప్రాయం

**జనం వెలుగు, హైదరాబాద్ ఫిబ్రవరి 15:-** రానున్న పంచాయతీ ఎన్నిక ల్లో నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే మళ్లీ ఎన్నికలకు నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతిపాదించింది. నోటా కన్నా తక్కువ ఓట్లు వచ్చిన వారు రెండోసారి ఎన్నికల్లో పోటీ చేకుండా నిబంధన తీసుకురావాలని భావిస్తోంది, ఒకే నామినేషన్ వేస్తే ఏకగ్రీవ ఎన్నిక ప్రకటించకుండా నోటాను అభ్యర్థిగా పరిగణించి ఓటింగ్ పెట్టాలని యోచిస్తోంది.ఈ విషయంపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అధ్యక్షతన వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం జరిగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రతి పాదనలపై రాజకీయ పార్టీలు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశాయి. నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలన్న ప్రతిపాదనను కాంగ్రెస్ పార్టీ తిరస్కరించింది.మళ్లీ ఎన్నికలు నిర్వహించడం చాలా ఖర్చుతో కూడిన వ్యవహారమని పేర్కొన్నది. ఒకే నామినేషన్ వచ్చిన చోట ఏకగ్రీవంగా ఎన్నిక ప్రకటించకుండా నోటాను అభ్యర్థిగా పేర్కొంటూ ఎన్నిక నిర్వహించాలన్న ప్రతిపాదనను బీఆర్ఎస్ సమర్థించింది. ఏకగ్రీవ ఎన్నికల అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉన్నందున అభిప్రాయం చెప్పలేమని బీజేపీ వెల్లడించింది.ఎన్నికల్లో నోటాకు సంబంధించిన నిర్ణయాలు రాష్ట్ర ఎన్నికల సంఘం పరిధిలోకి రాదని, దానికి అవసరమైన చట్టసవరణలు చేయాల్సి ఉంటుందని బీజేపీ నేతలు పేర్కొన్నారు. నోటా ఉండాలని, కానీ నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే మళ్లీ ఎన్నిక నిర్వహించడం సరికాదని సీపీఎం పార్టీ అభిప్రాయపడిందిఒకే అభ్యర్థి ఉన్న గ్రామా ల్లోనూ నోటా పెట్టి పోలింగ్ నిర్వహించాలని జనసేన పార్టీ సూచించింది. ఇక రెండు రోజుల్లో తమ నిర్ణయాన్ని ప్రకటిస్తామని టీడీపీ తెలిపింది. రాజకీయ పార్టీల నేతల సూచనలను పరిగణలోకి తీసుకున్న రాష్ట్ర ఎన్నికల సంఘం.. న్యాయ నిపుణుల సూచనలు కూడా స్వీకరించనుంది.ఇదిలా ఉండగా, పోటీలో ఉన్న అభ్యర్థులు ఎవరూ నచ్చలేదన్న అభిప్రాయాన్ని తెలిపే స్వేచ్ఛ ఉండాలన్న సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల్లో నోటాను ప్రవేశపెడుతూ 2016, 2018, 2019లో రాష్ట్రంలో నిబంధనలు సవరించారు. అయితే ఒకవేళ నోటాకే ఎక్కువ ఓట్లు వచ్చినప్పటికి ఆ




తర్వాత స్థానంలో ఉన్న వ్యక్తి ఎన్నికైనట్లు ప్రకటించాలని ప్రస్తుతం నిబంధన ఉన్నది.ఒకే నామినేషన్ వచ్చినట్లయితే ఏకగ్రీవంగా ప్రకటిస్తున్నారు. అయితే ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు కొన్ని చోట్ల బలప్రయోగాలు, జరుగుతున్నాయని నోటాతో ఎన్నికలు పెట్టాలని పలు ఎన్జీవోలు రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరాయి. ఆయా రాష్ట్రాల్లో ఎన్నికలపై అధ్యయనం చేసిన ఈసీ మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యానా విధానాలను పరిశీలించింది. ఈ రాష్ట్రాల్లో.. పోటీలో ఉన్న అభ్యర్థుల కన్నా నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే మళ్లీ ఎన్నికలు నిర్వహించాలనే నిబంధన అమల్లో ఉంది. రెండోసారి కూడా నోటాకే ఎక్కువ ఓట్లు వస్తే మాత్రం మళ్లీ ఎన్నిక నిర్వహింకుండా రెండో స్థానం ఉన్న అభ్యర్థిని ఎన్నికైనట్లు ప్రకటించేలా నిబంధనలున్నాయిహర్యానాలో మాత్రం నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే మళ్లీ ఎన్నిక నిర్వహించండంతో పాటు మొదటిసారి పోటీలో ఉన్నవారు తిరిగి పోటీ చేయరాదనే రూల్ ఉంది.

## ఫోన్ ట్యాపింగ్ కథ కంచికేనా

**జనం వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 15:-** తెలంగాణ రాజకీయాల్లో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక మలుపు చోటుచేసుకుంది. ఈ కేసులో %ా%2గా ఉన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్‌రావుకు ఊరట లభించింది. పలు దఫాలుగా విచారణ చేపట్టిన నాంపల్లి సెషన్స్ కోర్టు ప్రణీత్‌రావుకు బెయిల్ మంజూరు చేసింది. ప్రణీత్‌రావు చంచల్‌గూడ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై లాయర్ ఉమామహేశ్వరరావు ఫిబ్రవరి 11న ప్రతీణ్ రావు తరఫున వాదనలు వినిపించారు. స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సాంబశివారెడ్డి విచారణకు హాజరుకాకపోవడంతో పీపీ వాదనల కోసం విచారణ నేటికి వాయిదా వేశారు. ఈ కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఇతర నిందితులకు కోర్టులు బెయిల్ ఇచ్చాయని, ప్రస్తుతం ప్రణీత్ రావు ఒక్కరై జైలులో ఉన్నాయని లాయర్ ఉమామహేశ్వర రావు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ అడిషినల్ ఎస్పీ భుజంగరావు, మాజీ డీసీపీ ప్రభాకర్ రావులకు తెలంగాణ హైకోర్టు జనవరి 31న మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. మరో నిందితుడిగా ఉన్న అడిషనల్ ఎస్పీ తిరుపతన్నకు సుప్రీం కోర్టు బెయిల్ మంజూరు చేసిందని వాదనలు వినిపించారు. ప్రణీత్ రావు బెయిల్ పిటిషన్ పై ఇరువైపుల వాదనలు విన్న జడ్జీ జస్టిస్ రమాకాంత్ రెగ్యులర్ బెయిల్ మంజూరు చేశారు. బెయిల్ మంజూరు కావడంతో ప్రతీణ్ రావు త్వరలో విడుదల కానున్నారని ఆయన లాయర్ ఉమామహేశ్వరరావ తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్షనేతలైన కాంగ్రెస్, బీజేపీ నేతల ఫోన్లు ట్యాపింగ్ అయినట్లు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దర్యాప్తు మొదలుపెట్టింది. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు ఫోన్ ట్యాపింగ్ జరిగిందని దర్యాప్తులో తేలింది. ఎస్ఐబీలో ఉన్న 17 కంప్యూటర్లలో మొత్తం 42 హార్డ్ డిస్క్ లను తొలగించి.. వాటి స్థానంలో కొత్తవి అమర్చారు ప్రణీత్ రావు. పోలీస్ విచారణలో ప్రణీత్ రావు ఈ విషయాన్ని అంగీకరించారని అధికారులు తెలిపారు. మూసీ నదిలో నాలుగో బ్రిడ్జి కింద హార్డ్ డిస్క్ సంబంధించి శకలాలు గుర్తించారు. తమ వివరాలు తెలిసిపోతాయని హార్డ్ డిస్కులు ధ్వంసం చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని సీరియస్ గా తీసుకుని ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మాజీ ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావును మొదట అరెస్ట్ చేసింది. విచారణలో తెలిసిన సమాచారం ఆధారంగా అనంతరం అడిషనల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నను సైతం పోలీసులు అరెస్ట్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష నేతల ఫోన్లతో పాటు సినీ సెలబ్రిటీలు, ఇతర ప్రముఖుల ఫోన్లు సైతం ట్యాపింగ్ చేసినట్లు ఆరోపణలున్నాయి. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ఫోన్లు ట్యాప్ చేసి వారికి సంబంధించిన రాజకీయ, వ్యక్తిగత విషయాలు తెలుసుకున్నారని విచారణలో ఒక్కో విషయం వెల్లడవుతోంది. అయితే ఈ కేసులో ఒక్కొక్కరిగా టాస్క్ ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, ఎస్పీ భుజంగరావు, తిరుపతన్నలకు కోర్టులు బెయిల్ మంజూరు చేశాయి. తాజాగా ప్రణీత్ రావుకు నాంపల్లి సెషన్స్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

## కాంగ్రెస్ వైఫల్యాల కారణంగానే నీటి ఎద్దడి

**జనం వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 15:-** తెలంగాణలో ఏడాది పాలనలో కాంగ్రెస్ వైఫల్యంతో నీటి సంక్షోభం దిశగా రాష్ట్రం వెళ్తోందని మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. తెలంగాణ వ్యాప్తంగా భూగర్భజలాల గణనీయంగా తగ్గడం పట్ల ఆందోళన వ్యక్తమవుతోందన్నారు. తెలంగాణను భూగర్భజల సంరక్షణలో ఆదర్శంగా నిలిపిన గత బీఆర్ఎస్ ప్రభుత్వ నీటి ప్రణాళికలు కాంగ్రెస్ పాలనలో పూర్తిగా వైఫల్యానికి గురవుతున్నాయని విమర్శించారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో 2014 నుంచి 2023 వరకు భూగర్భజలాలు 56 శాతం పెరిగాయి. మిషన్ కాకతీయ ద్వారా 27,000కు పైగా చెరువులను పునరుద్ధరించాం. దాంతో ఏకంగా 15 లక్షల ఎకరాలకు సాగునీరు అందింది. మరోవైపు 8.93 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం పెరిగింది. రైతులకు సాగు కోసం భూగర్భజలాల నిల్వ స్థిరంగా ఉండి, తాగునీటి భద్రత సైతం పెరిగింది. అన్నదాతలకు పంటల సాగుకు సౌకర్యాలు అదే స్థాయిలో పెరిగాయి. కానీ, కేవలం 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బీఆర్ఎస్ తెచ్చిన ఈ వ్యవస్థ అస్తవ్యస్తం అవుతోంది.రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాల గణనీయంగా తగ్గడం నిజంగా ఆందోళనకరం. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతో రెండు మీటర్లకు పైగా భూగర్భజలాలు పడిపోయాయి. యాదాద్రి భువనగిరిలో 2.71 మీటర్ల భారీ తగ్గుదల నమోదైంది. మరోవైపు రంగారెడ్డి, మహబూబ్‌నగర్, ఇతర జిల్లాల్లోనూ భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా భూగర్భజలాల తగ్గుతున్నాయి. 120 కిలోమీటర్ల పొడవున గోదావరి పూర్తిగా నీరులేకుండా ఎండిపోతున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్వహణ వైఫల్యం వల్ల గోదావరిలో నీటి ప్రవాహం తగ్గిపోయింది. మేడిగడ్డ సహా ప్రాజెక్టు నీటి భద్రతను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని' హరీష్ రావు



ఆరోపించారు. రాష్ట్ర ప్రజలకు తాగునీటిని అందించిన మిషన్ భగీరథ రేవంత్ రెడ్డి పాలనతో పూర్తిగా కుంటుపడింది. తెలంగాణ ప్రజలు మళ్లీ బోర్లపైనే ఆధారపడాల్సిన పరిస్థితి తలెత్తింది. తాగునీటి కోసం ఎక్కువ మోటార్లు నడపాల్సి రావడం వల్ల కరెంట్ బిల్లులు పెరిగి ప్రజల జేబుకు చిల్లు పడి వారిపై ఆర్థిక భారం పెరుగుతోందన్నారు. కాంగ్రెస్ 14 నెలల పాలన తెలంగాణను నీటి సంక్షోభం వైపు నెట్టిందని, బలమైన నీటిపారుదల వ్యవస్థను తన నిర్లక్ష్యంతో కాంగ్రెస్ పతనం చేస్తోందన్నారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలు గణనీయంగా తగ్గిపోతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి నీటి పరిరక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. లేకపోతే రాబోయే నెలల్లో రాష్ట్రం మొత్తం మరింత తీవ్రమైన నీటి కొరతను ఎదుర్కోవాల్సి వస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

### ఈ నెల 23 న, నిరుద్యోగ మహిళలకు జాబ్ మేళా



**జనం వెలుగు, బాల్కొండ:** బాల్కొండ మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాదాత ఏనుగు దయానంద్ రెడ్డి ఈ నెల 23 న నిరుద్యోగ మహిళలకు జాబు మేళాను నిర్వహించడం జరుగుతుంది. చిట్టాపూర్ గ్రామంలోని వసంత ఫంక్షన్ హాలులో ఆదివారం నిర్వహించే జాబు మేళాలో సుమారు 1000 మహిళలకు ఉపాధి అవకాశాలను దయానంద్ రెడ్డి కల్పించ నున్నారు.

### బిసిల కుల సర్వే, పూర్తి స్థాయి నివేదికను అసెంబ్లీ పెట్టాలి:ఎంఎల్సి కవిత



**జనం వెలుగు, ఆర్మూర్:-** బిసి కులాల కులగణన పూర్తి స్థాయి నివేదికను రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని ఎంఎల్సి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. ఖమ్మంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో శనివారం నిర్వ హించిన బిసి సంఘాల రౌండు టేబుల్ సమావేశంలో పాల్గొని ఆమె ప్రసంగించారు. బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగా లలో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లను కల్పిస్తామనడం చాలా దారుణమని ఆమె అన్నారు. బిసిలకు రిజర్వేషన్లకు ఒక వేళ రాజ్యాంగ రక్షణ ఉంటే అభివృద్ధిలో అమెరికాను ఏనాడో మన భారత దేశం మించి పోయేదని ఆమె అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారమే బిసిలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడం వలన 1.5 నుండి 2 శాతం బిసిల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున సుమారు 48 శాతం బిసిల జనాభా ఉంటుందని, అయితే ఏ ప్రాతిపదికన బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తారని ఆమె ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తా మని కాంగ్రెసు పార్టీ హామీచ్చిందని ఆమె తెలిపారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలను కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయ పరమైన చిక్కులు వస్తాయని ఏ ఒక్క అంశంపై అయిన కోర్టుకే వెళ్ళితే మొత్తం బిల్లు చెల్లించకుండా చిక్కులు రానున్నందున మూడు రంగాలకు వేర్వేరుగా బిల్లులను పెట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

### నిన్నే శాశ్వతంగా బహిష్కరించే రోజు దగ్గరలోనే కేసిఆర్ ను నీవు బహిష్కరించడమేంటి బాల్కొండ ఎంఎల్ఏ వేముల ప్రశాంత్ రెడ్డి




**జనం వెలుగు, బాల్కొండ:-** తెలంగాణ రాష్ట్రాన్ని సాదించిన కేసిఆర్ ను, నీవు బహిష్కరించమేంటని, నిన్నే త్వరలో రాష్ట్ర ప్రజలు బహిష్కరించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని సిఎం రేవంత్ రెడ్డిని, మాజి మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి విమర్శించాడు. ఓటుకు నోటు కేసులో దొంగ లాగా దొరికిన నిన్ను రాష్ట్ర ప్రజలు తరిమే రోజు రానున్నదని ఆయన మండిపడ్డాడు. కేసిఆర్ లేకపోతే తెలంగాణానే లేదని, తెలంగాణ ఉద్యమంలో చావు ముఖం నుండి వచ్చిన కేసిఆర్ ను విమర్శించే స్థాయి నీకు లేదని ఆయన అన్నాడు. ఒకవేళ కేసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించకపోతే ఆంధ్ర పాలకుల మోచేతి నీళ్ళు త్రాగుతూ నీవు బ్రతికేవాడివని రేవంత్ రెడ్డిని విమర్శించాడు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన నీవు ఇచ్చిన హామీలలో ఏ ఒక్క హామీని సక్రమంగా నెరవేర్చలేదని ఆయన దుయ్యబట్టాడు. మహారాష్ట్రలో ప్రచారం చేస్తే అక్కడ, డిల్లీలో ప్రచారం చేస్తే అక్కడ నీవు ఎక్కడ పనిచేసినా అక్కడా కాంగ్రెసు పార్టీ చిత్తుగా ఓడిపోయిందని ఆయన ఆరోపించాడు. బిసిల కులగణనను కాంగ్రెసు నాయకులే తప్పు పడుతున్నారని, బిసిల జనాభా ఎందుకు తగ్గిందని బిసిలకు జవాబివ్వాల్సిన బాధ్యత నీపై లేదా అని ఆయన ప్రశ్నించాడు.

### సిఎంఓ ఆదేశాలను భేఖాతారు చేసిన కమీషనర్. బిజెపి నాయకుడు జివి నరసింహారెడ్డి.



**జనం వెలుగు, ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ ఏక చక్రాధిపత్యం వహిస్తు తెలంగాణ రాష్ట్ర సిఎంఓ నుండి వచ్చిన ఆదేశాలను భేఖాతారు చేయడం ఒంటెద్దు పోకడలకు నిదర్శనమని మాజి బిజెపి ఫ్లోర్ లీడర్ జివి నరసింహారెడ్డి విమర్శించాడు. ఆర్మూర్ మున్సిపల్ లో జరిగిన అవినీతి అక్రమాలు, అక్రమ ఇంటి నెంబర్ల కేటాయింపు, దొంగ బిల్లులతో మొరం తరలించడం, కాలం చెల్లిన వాహనాలు కొనుగోలు చేయడం తదితర అంశాలపై గత సంవ త్సరం నవంబర్ 16 న,పిటిషన్ నంబర్ 10855/Gen-GP/2024 ము ఖ్యమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపాడు.దానిపై స్పందించిన సి ఎంఓ జనవరి 17న విచారణ జరపాలని ఆదేశాలను జారీ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ఉత్తర్వులను పంపిన కానీ ఇప్పటివరకు దానిపై స్థానిక మున్సిపల్ కమీషనర్ ఏలాంటి చర్యలు తీసుకోకుం డా కాలయాపన చేస్తూ అవినీతి అక్రమాలకు వత్తాసు పలుకుతు న్నాడని ఆయన ఆరోపించాడు. స్వయంగా సిఎం పేషీ నుండి అత్యవసరంగా విచారణ జరిపించాలని ఉత్తర్వులు వచ్చిన పట్టించుకొక పోవడం సిగ్గుచేటని ఆయన ఆం దోళన వ్యక్తం చేశాడు. జరిగిన అవినీతి అక్రమాల్లో కమీషనర్ కు వాటా ఉందని అనుకోవాలా అని ఆయన ప్రశ్నించాడు. ఆర్మూర్ మున్సిపల్ లో జరిగిన అవినీతి అక్రమాలపై ప్రజలకు బహిర్గతం చేయాల్సిన అవసరం కమీషనర్ పై ఉందని ఆయన డిమాండ్ చేశాడు. తక్షణమే వచ్చిన ఫిర్యాదుపై విచారణ చేసి ఉన్నత అధికారులకు నివేదికను